# మధురమైన మాటే గెలుపుకు బాట

(గతవారం తరువాయి)

మాట్లాడే నైపుణ్యం వల్ల కలిగే ప్రయోజనాలు, దాని ప్రాముఖ్యత గురించి గతవారం తెలుసుకున్నాం. ఈవారం ఇంటర్వ్యూలో నెగ్గేందుకు, ఇతర అంశాల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం.

## వినడం ఓ కళే

కమ్యూనికేషన్ స్కిల్స్‌లో వినడం కూడా ఒక ప్రాముఖ్యమైన అంశమేనని గ్రహించాలి. ఈ కిందివాటిని గమనించండి.

-మీకు సహనం అనేది తప్పనిసరిగా ఉండాలి. మాట్లాడేవారికి అవకాశం ఇవ్వడం వివే కవంతమైన లక్షణం. తద్వారా వారిని ప్రోత్సహించిన వారుగా ఉంటారు. దీంతో మీపై వారికి సదభిప్రాయం ఏర్పడుతుంది.

-ఎదుటివారు మాట్లాడుతుంటే మధ్యలో మాట్లాడం, ప్రశ్నలు వేసే ప్రయత్నం చేయవద్దు. వినడం వల్ల మీపైమీకు మరింత విశ్వాసం పెరుగుతుంది.

-వినేందుకు సాధ్యమైనంత ఎక్కువ సమయం తీసుకోండి. శ్రద్ధగా వింటున్నట్లుగా కనిపించాలి. టీమ్ లీడర్‌గా రాణించాలంటే టీమ్‌లో ఉండే సభ్యుల మాటలను వినేందుకు ఆసక్తి చూపాలి.

## వినే కళను వృద్ధి చేసుకునే మార్గాలు

-చెప్పే అంశాన్ని ఏకాగ్రతతో, ఆసక్తితో, సహనంతో వినాలి. అందుకు మీరు చూసే దృష్టిపై ఆధారపడి ఉంటుంది. ఎదుటివారు మాట్లాడుతున్నప్పుడు మీరు మీ దృష్టిని అటుఇటూ చూస్తే చెబుతున్నవారికి మీపై మంచి అభిప్రాయం ఉండదు. అలాగే బాడీ లాంగ్వేజ్, ఫేస్‌ఎక్స్‌ప్రెషన్స్, టోన్‌వాయిస్ ఇవన్నీ శ్రద్ధగా వింటున్నారో లేదో తెలిపే ముఖ్యమైన సాధనాలుగా చూపుతాయి. ఒకవేళ మీరు ఏదైనా వాదోపవాదాలు పెట్టుకోవాలంటే అదంతా హుందాగా, కళాత్మకంగా ఉండాలి. వినడం ఒక అద్భుతమైన కళని మరచిపోవద్దు. కాబట్టి వినేందుకు, మాట్లాడేందుకు నైపుణ్యంగా మిమ్మల్ని మీరు తీర్చిదిద్దుకోండి. ఎంత ఎక్కువగా వింటే, అంత తక్కువ సమయంలో ఎక్కువ విషయాలను తెలుసుకోవచ్చు. చక్కగా వినేవారు నిజమైన వినేదారుడిగా అవుతాడు. సంభాషణ అనేది ఒక టెన్నిస్ మ్యాచ్‌లా ఉంటుంది. ఇద్దరి వ్యక్తుల మాటలు, వినటం ఇలాగే ఆసక్తికరంగా, రసవంతంగా, ఉత్సాహంగా, అహ్లాదకరంగా ఉండాలి.








-మీ మధ్య సంభాషణ జరుగుతున్నప్పుడు మీతో మాట్లాడే వ్యక్తికి మాట్లాడే అవకాశాన్ని ఇవ్వండి. ఆ సంభాషణను శ్రద్ధగా ఆలకించండి. విన్నదాంట్లో ఏవి నీకు నచ్చులేదో, ఏవీ నచ్చాయో వాటన్నింటిపి పాయింట్ల రూపంలో నోట్ చేసుకోండి.

-ఒకవేళ మీరు ఏవైనా ప్రశ్నలను అడిగినప్పుడు వాటికి ఇచ్చే సమాధా నాలను కూడా ఆసక్తిగా వినాలి.

-సంభాషణల మధ్య అపార్థాలకు చోటు లేకుండా చూసుకోవాలి.

## ఇంటర్వ్యూలో నెగ్గడం ఎలా?

ఉద్యోగం కోసం ఎదుర్కొనే ఇంటర్వ్యూలు రెండురకాలుగా ఉంటాయి. మొదట నీగురించి నీవు పరిచయం చేసుకుని, నీగురించి చెప్పడం. ఇది ప్రొఫెసనల్ జాబ్స్, ఎగ్జిక్యూటివ్ పొజిషన్‌గా విభజింపబడిది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సైన్ అండ్ టెక్నాలజీ, మెడిసిన్, ఇంజినీరింగ్, అగ్రికల్చర్, చార్టర్ అకౌం టెంట్స్, కంపెనీ సెక్రటరీస్, బిజినెస్, మార్కెటింగ్, సేల్స్ కమ్యూనికేటర్స్, మేనేజ్‌మెంట్, పబ్లిక్ రిలేషన్, సివిల్ సర్వీసెస్ మొదలైనవి.

## ఇంటర్వ్యూలు మూడురకాలు

1) పర్సనల్ ఇంటర్వ్యూ, 2) సబ్జెక్టు/టెక్నికల్ ఇంటర్వ్యూ, 3) గ్రూప్ డిస్కషన్స్. ఈ మూడురకాల ఇంటర్వ్యూలు మీలో ఉండే తెలివి, కమ్యూనికేషన్ స్కిల్స్, లాంగ్వేజ్ స్కిల్స్ వంటివన్నింటిని పరిశీలిస్తారు.

## ఆత్మవిశ్వాసం ముఖ్యం

ఏరకమైన ఉద్యోగానికైనా ఇంటర్వ్యూ అనేది ముఖ్యమైనది. మీకెన్ని డిగ్రీలున్నా, ఎంత అనుభవం ఉన్నా ఇంటర్వ్యూలో మీరు నైపుణ్యంగా ప్రవర్తించకపోతే సెలక్ట్ కాలేరు. ఇంటర్వ్యూలో ఎదుటివారు అడిగేవన్నింటికి సమాధానం చెప్పినా అధికారులను మెప్పించేది మాత్రం మీరు మాట్లాడే విధానంపైనే ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఇంటర్వ్యూకు హాజరయ్యేందుకు మీరు చక్కగా ప్రాక్టీస్



-ఉపాధి కోసం అన్వేషించే వ్యక్తికి కావాల్సింది మొదట బాగా వినేవ్యక్తిగా ఉండాలి. మీరు కనీసం రోజుకు 18 గంటలు హార్డ్‌వర్క్, హోమ్‌వర్క్, టీవ్‌వర్క్, స్మార్ట్‌వర్క్, నెట్‌వర్క్ చేయాలి. పరిసరాల్లో జరుగుతున్న మార్పులు, సంఘటనలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటూ ఉండాలి.

- ఇంటర్వ్యూకు హాజరవుతున్నప్పుడే మానసికంగా, శారీరకంగా నిచ్చెన కిందకు వెళ్తున్నట్లుగా కాకుండా నిచ్చెనపైకి ఎక్కుతున్నట్లుగా ఫీలవుతూ వెళ్లాలి. కంపెనీకి నీవెంతో అవసరం అనేభావం వారిలో కలిగించడమే సక్సెస్‌ఫుల్ ఇంటర్వ్యూ అవుతుంది. ఒకవేళ వారు నీ ఓరిజనల్ సర్టిఫికేట్లను, పాస్‌ఫోటోలను, ఇతర రెఫరెన్స్‌లను అడుగుతారు కాబట్టి వాటన్నింటిని ఒకరోజు ముందే సిద్ధం చేసుకోవాలి.

## పర్సనల్ ఇంటర్వ్యూ

-పర్సనల్ ఇంటర్వ్యూ అంటే కంపెనీ డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారులు చేస్తారు. ఇందులోనే వారు మీలో ఉండే కమ్యూనికేషన్ స్కిల్స్, రీజనింగ్ ఎబులిటీ, లీడర్‌షిప్ ఎబులిటీ, క్రియేటివ్‌టీ, ఇవ్వడం, తీసుకోవడం, కంపెనీకి చెందిన నైపుణ్యత వంటివన్నింటిని గమనిస్తారు.

-ఇన్నర్ అండ్ అవుటర్ పర్సనాల్టీ బ్యూటీని గమనిస్తారు.

-ఇంటర్వ్యూకు హాజరవుతున్న రెండుమూడు రోజుల ముందే



పూర్తిగా సిద్ధపడాలి. ఆత్మవిశ్వాసాన్ని, మిమ్మల్ని మీరు అంచనా వేసుకునేవిషయంలో ఒక ఊహను నిర్మించుకోండి. తద్వారా మీలో ఉండే బలమైన, బలహీనతలను గుర్తించగలరు. బిజినెస్‌లోను, వ్యక్తిగత జీవితంలోను మీరు ఇదివరకు పొందిన విజయాలు, నిరుత్సాహానికి గురైన పరిస్థితులను నెమరువేసుకోండి. తద్వారా మానవసంబంధాలు, లక్ష్యం, అవసరాలు వంటివన్నింటిపై ఒక అవగాహనకు రాగలరు.





## సబ్జెక్టు ఇంటర్వ్యూ

ప్రాజెక్టు అసైన్‌మెంట్, టెక్నికల్‌గా మీకున్న క్వాలిఫికేషన్లు, ఇంటర్న్‌ర్‌షిప్ ప్రొగ్రామ్, క్రియేటివ్‌టీ, సబ్జెక్టుపై మీకుండే ఆసక్తి, నైపుణ్యత వంటివన్నింటిని ఇందులో అంచనా వేస్తారు. అంతేకాక మీరు ఏ స్థాయిలో కంపెనీకి ఉపయోగపడగలరో ఒక నిర్ణయానికి వస్తారు. ఈ ఇంటర్వ్యూలు ఒక గ్రూపు కాని, లేదా టెక్నికల్‌గా నిపుణులైన వారు చేస్తారు. ఈ ఇంటర్వ్యూలో మీరు మళ్లీ మీ పాత పుస్తకాలు, ప్రాజెక్టుకు సంబంధించిన రిపోర్టులన్నింటిని చూపించాల్సి ఉంటుంది. అంతేకాక వార్తపత్రికలు, విదేశీ జర్నల్స్, మాస, వారపత్రికలు వంటివాటిని రెఫర్ చేస్తుండాలి. కరెంట్ ఆఫైర్స్ వాటిలో కూడా క్షుణ్ణంగా సిద్ధపడాలి.

## గ్రూప్ డిస్కషన్స్

ఈ గ్రూప్ డిస్కషన్స్‌లోనే మీకున్న కమ్యూనికేషన్ నైపుణ్యతను అంచనా వేస్తారు. మీలో నాయకత్వం లక్షణాలు ఎంతవరకు ఉన్నాయి, మీ ప్రవర్తన, మాట్లాడేవిధానం, విషయాలపై మీకుండే అవగాహనను ఈ ఇంటర్వ్యూ ద్వారా ఎన్నుకుంటారు. ఒక అంశానికి లేదా పనికి సంబంధించిన ప్రణాళిక, తద్వారా దానిపై తీసుకునే నిర్ణయాలు, దానిద్వారా తలెత్తే సమస్యలకు మీరు చూపే పరిష్కారం వంటివన్నింటిని ఇందులో గమనించి, సెలక్టు చేస్తారు.

## గ్రూప్ డిస్కషన్స్‌లో వారు గమనించాల్సిన అంశాలు

-కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, టీమ్ బిల్డింగ్ స్కిల్స్, మేనేజ్‌మెంట్ స్కిల్స్, బాధ్యతలు స్వీకరించడం, వాటిని నడపడం, లీడర్‌షిప్ స్కిల్స్, ప్రెజెంటేషన్ స్కిల్స్, నెగోటియేటింగ్ స్కిల్స్, అబ్జర్వేషన్ స్కిల్స్, పబ్లిక్ రిలేషన్స్ టెక్నినిక్స్, లాంగ్వేజ్ స్కిల్స్ వంటివే కాక చిరునవ్వు, షేక్‌హ్యాండ్, చూసే విధానం వంటిని కూడా గమనిస్తారు. హుందాగా, ఆహ్లాదకంగా మాట్లాడాలి.

-ఇది చర్చావేదిక కాదు అనే విషయాన్ని గమనించాలి. డిస్కషన్ వేరు, చర్చ వేరు. మీరు మాట్లాడుతున్నప్పుడు మీ బాడీ లాంగ్వేజ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. సహనంతో ప్రవర్తించండి.

## పాజిటివ్ లాంగ్వేజ్

మీరు మాట్లాడుతున్నప్పుడు పదాల ఉచ్చరణలో జాగ్రత్తగా ఉండాలి. వాటిని ఎన్నుకునే విధానంలో జాగ్రత్త అవసరం. ప్రజలు సరళంగా ఏభాషనైతే మాట్లాడుతున్నారో దాన్నే ఉపయోగిస్తే బాగుంటుంది. మీ సంభాషణ పాజిటివ్‌వేలో ఉండాలి. నెగేటివ్ వర్డ్స్‌ను ఉపయోగించవద్దు. ఇంగ్లిష్ ఇప్పుడు గ్లోబల్ లాంగ్వేజ్ మాత్రమేకాక పాపుల్ లాంగ్వేజ్ అయ్యింది. వేయి భాషల కంటే కమ్యూనికేషన్ లాంగ్వేజ్ మాట్లాడం ఉత్తమం. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచే పలురకాల పుస్తకాలున్నాయి. అలాగే గ్రామర్ విషయంలోను జాగ్రత్త తప్పనిసరి. భాషను వాడుతున్నప్పుడు మీ పరిజ్ఞానం కంటే ఎదుటివారికి సరళంగా అర్థమయ్యేలా మాట్లాడం వివేకవంతుల లక్షణం. కాబట్టి వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని, ఇంటర్వ్యూకు హాజరవ్వండి. మీరు ఆశించే ఉద్యోగం తప్పక పొందుతారు.

■ కెరీర్ డెస్క్